
త్రిపురాంతకంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి


వై.పాలెం: పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్


దర్శి: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు


దర్శి: సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో..

- వాడవాడలా స్వాతంత్ర్య దిన వేడుకలు
- గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన జగనన్న
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

దర్శి: నియోజకవర్గంలో స్వాతంత్ర్య దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలు ఎగురవేసి వందనం చేశారు. పాఠశాలల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కేవీరెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా వందనం చేసి అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, కౌన్సిలర్లు మేడం మోహన్‌రెడ్డి, తుళ్లూరి బాబూరావు, ఆవుల జ్యోతి శివారెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, విద్యార్థి విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, ఇత్తడి సామ్యేల్, కొడవటి జాన్, నాయకులు మజ్జువలి, కుంటా అచ్చారావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో..

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భానుసాయి జాతీయ జెండాను ఎంగురవేశారు. జాతీయ జెండా గొప్పతనాన్ని చాటి చెప్పారు. చట్టాల గురించి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, సెక్రటరీ ఎస్.సుబ్బారెడ్డి, న్యాయవాదులు రవీంద్ర, శ్రీను, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు,

వ్యవసాయ పరిశోధనా స్థానంలో..

వ్యవసాయ పరిశోధనా స్థానం, కృషి విజ్ఞాన కేంద్రాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ప్రిన్సిపల్ సైంటిస్ట్ హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి, కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రమేష్‌ల అధ్వర్యంలలో ఘనంగా జరిగాయి. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్, రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ పి.సుమన్ స్వాతంత్ర్య దినోత్సవం, అమరవీరుల త్యాగఫలాన్ని వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం రీసెర్చ్ అసోసియేట్ పి.హరిత పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్రసతుల్ బుష్రా లిల్ బనాత్ (నిస్వాన్), వుచ్చల మిట్ట ప్రాంగణంలో యామ్–ఉల్–ఆజాదీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణంలోని ఉలమా–ఎ–కిరామ్ హాఫిజ్ మొఘల్ అఫ్రిద్ సాహెబ్, హాఫిజ్ అబ్దుస్సలాం, సాహెబ్, హాఫిజ్ నాసిర్ సాహెబ్, హఫిజ్ ఖాలిద్ సాహెబ్, మౌలానా ఆఖిల్ సాహెబ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారతదేశ చరిత్ర గురించి వివరించారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేశారని, కులాలు, మతాలు లేనటువంటి పాలన అందించారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మండల కేంద్రాల్లో కూర్చొని గ్రామాలను శాసించడం కాదని, గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉండి ప్రజల వద్దకు వెళ్లి పరిపాలన అందించడమే గ్రామ స్వరాజ్య లక్ష్యమన్నారు. అటువంటి గ్రామ స్వరాజ్యాన్ని జగనన్న తీసుకొని వచ్చారని, సచివాలయం నిర్మించడమంటే ఒక బిల్డింగ్ నిర్మించడం కాదని, ఆ గ్రామానికి అన్ని ప్రభుత్వ వ్యవస్థలను అక్కడ కూర్చోబెట్టడమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 15 వేలకు పైబడి గ్రామ సచివాలయాలు, 17 వేల పాఠశాలలు, 10 వేలకు పైబడి డిజిటల్ లైబ్రరీలు, విలేజ్ క్లీనిక్‌లు జగన్ మోహన్‌రెడ్డి పాలనలో నిర్మించి నిజమైన స్వతంత్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల కన్వీనర్లు ఏకుల ముసలారెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి, పాలిరెడ్డి కృష్ణారెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, ఆదిత్య విద్యా సంస్థల అధినేత సూరె రమేష్, వివిధ విభాగాల నాయకులు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, ఆర్.అరుణాబాయి, అల్ల అంజనేయరెడ్డి, ఎం.ఆదిశేషు, పల్లె సరళ, ఎనిబెర శార, పి.రాములు నాయక్, జానకి రఘు, కందూరి కాశీవిశ్వనాథ్, కృష్ణ, ఎస్.వెంకటరెడ్డి, వాడాల పద్మ, రోషిరెడ్డి పాల్గొన్నారు.


దొనకొండ: మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ ఉష

త్రిపురాంతకం: స్వాతంత్ర్య దిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ అసాన్, ఎస్ఐ శివబసవరాజు, ఎంఆర్సీ వద్ద ఎంఈఓలు మల్లికార్జున నాయక్, రాజశేఖర్‌రెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఓ సంఘమేశ్వరరెడ్డి, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి భాస్కరరెడ్డి, ఎస్ఎస్సీ కార్యాలయం వద్ద డీఈ విజయలక్ష్మి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు జరిగాయి.

పెద్దారవీడు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల స్థాయి అధికారులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుతులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ జి.గోపి, ఎంఈఓ పి.శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ నాగేందర్‌రెడ్డి, గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: స్వాతంత్ర్య సమరవీరుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని తహసీల్దార్ అశోక్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, అటవీ శాఖ కార్యాలయంలో రేంజి అధికారి హరి, కొర్రప్రోలు రేంజి కార్యాలయంలో రేంజి అధికారి ఖాజా రహంతుల్లా, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సావిత్రి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిత్తూరి హారికలు జెండా వందనం చేశారు. స్థానిక భ్రమరాంబ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన భారీ జాతీయ జెండా అందరినీ ఆకట్టుకుంది.

దొనకొండ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు అధికారులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రమాదేవి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.త్యాగరాజు, రైల్వే పింఛనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సెక్రటరీ బి.జయరాజు, గౌతమి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నానీ, జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎస్.సాంబశివరావు, కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేకాధికారి మమత, విశ్వభారతి విద్యాలయంలో కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డిలు జాతీయ జెండాలు ఎగురవేశారు. విశ్వభారతి విద్యాలయం విద్యార్థులు 100 అడుగుల త్రివర్ణ పతాకాన్ని స్థానిక పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం స్థానిక రైల్వే స్టేషన్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌతమి కాలేజీ ప్రిన్సిపాల్ నాని ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఎంఈఓ–2 షేక్ అమీర్, ఏఓ వి.బాలకృష్ణనాయక్, పి.కృష్ణమూర్తి, అడ్మిన్ అధికారి షేక్ దావూద్, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


త్రిపురాంతకం పోలీసుస్టేషన్ వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేస్తున్న సీఐ అసాన్

కురిచేడు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల పతాకం శుక్రవారం రెపరెపలాడింది. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, ఎస్ఎంసీ చైర్మన్‌లు, ఆయా కార్యాలయాల అధికారులు పతాకావిష్కరణ చేశారు. అనంతరం స్వాతంత్ర్య దిన విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని గ్రామ తలారీలను రెవెన్యూ అధికారులు, సిబ్బంది సత్కరించారు.

తాళ్లూరు: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమే స్వాతంత్ర్య..అని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఏవో సత్యం అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులు జెండా ఎగరవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ టీవీ రమణారావు, ఎంఈవోలు సుబ్బయ్య, సుధాకర్‌రావు, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మారం వెంకారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

మండలంలోని వెలుగువారిపాలెం సర్పంచ్ ముచ్చుమారి కోటేశ్వరమ్మ బ్రహ్మారెడ్డిలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 12 కుర్చీలు బహూకరించారు. అదనపు తరగతి గదికి సంబంధించిన గదికి గ్రిల్‌కు 35 వేల రూపాయల విరాళం ఇస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు కుర్చీలు ఇవ్వడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు అన్నారు.

ముండ్లమూరు (దర్శి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగరవేసి వందనం చేశారు. జాతీయ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీరాజ్ ఏఈ పాల్గొన్నారు.

కంప్యూటర్ల బహూకరణ

కెల్లంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు రిటైర్డ్ ఛీఫ్ ఇంజినీర్ నిడమానూరి నాగేశ్వరరావు రూ.70 వేల విలువైన రెండు కంప్యూటర్లు, ప్రింటర్, డెస్క్ మెటీరియల్ బహూకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


ముండ్లమూరు: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సుంకర సునీత

త్రిపురాంతకం (యర్రగొండపాలెం): దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ సామ్రాజ్య వాదులపై పోరాటాలు జరిపి అనేక మంది మహానుభావులు ప్రాణ త్యాగం చేశారని, వారు చేసిన త్యాగం వల్లే తామందరం స్వేచ్ఛగా జీవించగలుతున్నామని, అటువంటి వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఆళ్ల ఆంజనేయరెడ్డి, శాయిపనేని సుబ్బారావు, పాటిబండ్ల కృష్ణ, ఎనిబెర శార, చిన్న ఏసు, సిద్ధయ్య, పేరిరెడ్డి, ఆళ్ల ఆంజలి, జి.ముసలయ్య, ఇమ్మానియేలు, నాయకులు ఆళ్ల కృష్ణారెడ్డి, శంబిరెడ్డి, పల్లె సరళ, బాల కోటిరెడ్డి, గుమ్మా గురవయ్య, కోటి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ఎందరో వీరుల త్యాగ ఫలంతో దేశానికి ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి లభించిందని తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వెంకటయ్య, స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సంపత్‌కుమార్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ కిషోర్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ఇందిర, కేజీబీవీ ప్రిన్స్‌పాల్ లిల్లీప్రకాశ్‌వాణీ పాల్గొన్నారు. సచివాలయంలో సర్పంచ్ ఓబులేసు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పలు పాఠశాలల్లో పదో తరగతిలో మొదటి, రెండు స్థానాలు వచ్చిన విద్యార్థులకు దాతలు నగదు బహుమతులు అందజేశారు. ముటుకుల, తెల్లగట్ల పాఠశాలల్లో గ్రామస్తులు కొందరు విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు.


పెద్దదోర్నాల: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అశోక్‌రెడ్డి


దర్శి: మాట్లాడుతున్న ఎంపీపీ తాటికొండ


కురిచేడు: తలారీలను సత్కరిస్తున్న రెవెన్యూ అధికారులు


పెద్దారవీడు: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్ఐ గోపి


దర్శి: వ్యవసాయ పరిశోధనా స్థానంలో..


పుల్లలచెరువు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..